ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 10.10.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. కౌమార బాలికల ఆరోగ్యం, పోషణ, సమగ్ర అభివృద్ధిపై మరింత దృష్టి సారించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

2. రాజస్థాన్‌లో జరుగుతున్న తరంగ్ శక్తి 2026 కార్యక్రమాలలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరవుతారు.

3. గ్లోబల్ సౌత్ ఆందోళనలను విస్తృతంగా ప్రచారం చేయడానికి భారత్, ఆఫ్రికా దేశాలు కలిసి పనిచేయాలని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు.

4. ఆస్ట్రేలియాలో జరుగుతున్న వరల్డ్ బౌల్స్ ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్ టోర్నమెంట్ లో భారత్ కు మొట్టమొదటి పతకాన్ని ఖాయం చేసి పుతుల్ సోనోవాల్ చరిత్ర సృష్టించారు.

--------------------------

## PM WOMEN'S SUMMIT

కౌమార బాలికల ఆరోగ్యం, పోషణ, సమగ్ర అభివృద్ధిపై మరింత దృష్టి సారించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు జరిగిన మహిళా, శిశు అభివృద్ధి జాతీయ శాఖా సదస్సు ముగింపు వేడుకలకు ప్రధానమంత్రి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ... సంక్షేమ పథకాల విజయానికి ప్రభుత్వ ప్రయత్నాలతో పాటు ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు. అంగన్వాడీలను సామాజిక భాగస్వామ్య కేంద్రాలుగా మార్చాలని పిలుపునిచ్చారు. కేంద్ర,

రాష్ట్రాల మధ్య సహకార నిర్ణయాల ప్రాముఖ్యతను  ప్రధానమంత్రి వివరించారు. క్షేత్రస్థాయి నుంచి అనుభవాలు, ఆవిష్కరణలు, ఆచరణాత్మక పరిష్కారాలను పంచుకునేందుకు వీలుగా, రాష్ట్రాలు జిల్లా స్థాయిలో, నగర పాలక, మహానగర పాలక స్థాయిలలో చింతన్ శిబిరాలను నిర్వహించాలని ప్రధానమంత్రి సూచించారు.

**NSD**

----------------------------

**REV PM-MAHALAYA**

మహాలయ పర్వదినం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు సమాజంలో ఆనందం, కరుణ, ఆశను నింపాలని సామాజిక మాధ్యమంలో తన సందేశాన్ని పంచుకుంటూ... లోకమంతటా శాంతి, శ్రేయస్సు నెలకొనాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు. మహాలయ పితృ పక్షం ముగింపును, దేవీ పక్షం ప్రారంభాన్ని సూచిస్తుందని, ఇది దుర్గామాత రాకకు నాంది పలుకుతుందని అమిత్ షా అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి జీవితంలోకి అపారమైన ఆనందం, సంతోషం, శ్రేయస్సును తీసుకురావాలని అమిత్ షా ఆకాంక్షించారు.

**NSD**

----------------------------

**RAJASTHAN-TARANG SHAKTI**

రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ వైమానిక స్థావరంలో జరుగుతున్న బహుళజాతి వాయు విన్యాసాలు'తరంగ్ శక్తి 2026'  కార్యక్రమాలలో ఈరోజు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరవుతారు. సెప్టెంబర్ 26 న ప్రారంభమైన ఈ విన్యాసాలు ఈ నెల 12న ముగుస్తాయి. మిత్రదేశాల వైమానిక దళాల మధ్య కార్యాచరణ సహకారం, పరస్పర సమన్వయం, వ్యూహాత్మక అవగాహనను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ విన్యాసాలు జరుగుతున్నాయి. భారత వైమానిక దళంతో పాటు ఆస్ట్రేలియా, అమెరికా, UAE, ఫ్రాన్స్, జర్మనీ, శ్రీలంక, బంగ్లాదేశ్ మొత్తం 7 మిత్రదేశాలు పాల్గొంటున్నాయి. మరికొన్ని ఇతర

దేశాలు పరిశీలకులుగా ఉన్నాయి. ఈ విన్యాసాలలో F-35 లైట్నింగ్ II, రఫేల్, F-16, A400M, KC-30A వంటి విభిన్న శ్రేణి అధునాతన విమానాలు పాల్గొంటున్నాయి.

**NSD**

---------------------------

**SITHARAMAN-SINGAPORE PREZ-PM**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సింగపూర్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, ప్రధాన మంత్రి లారెన్స్ వాంగ్‌లతో సమావేశమయ్యారు. భారత్, సింగపూర్ మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయడం, ప్రపంచ ఆర్థిక పరిణామాలు, పెట్టుబడి అవకాశాలపై వారు చర్చలు జరిపినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇరుదేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడం, ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టం చేయడంపై ఈ సమావేశం దృష్టి సారించిందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------------

**SC-JUVINILE JUSTICE ACT**

2015 బాలల న్యాయ సంరక్షణ చట్ట పదేళ్లు పూర్తయిన సందర్భంగా, సుప్రీంకోర్టు బాలల న్యాయ కమిటీ, యూనిసెఫ్ సహకారంతో ఈ రోజు న్యూఢిల్లీలో జాతీయ వార్షిక భాగస్వాముల సంప్రదింపుల సమావేశాన్ని నిర్వహిస్తోంది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో, ఇప్పటివరకు సాధించిన విజయాలను సమీక్షించి, అమలులో ఉన్న సవాళ్లను గుర్తించి, రాబోయే దశాబ్దంలో బాలల న్యాయ, రక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడానికి గల ప్రాధాన్యతలపై చర్చలు జరుపుతారు.

**NSD**

---------------------------

**US - RUSSIA DIESEL**

రష్యాలో తయారయ్యే డీజిల్ ఇంధన అమ్మకాలు, దిగుమతులపై విధించిన ఆంక్షలను తాత్కాలికంగా ఎత్తివేస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల మధ్య జరిగిన ఉన్నత స్థాయి సంభాషణల అనంతరం ఈ నిర్ణయం వెలువడింది. ఈ మేరకు రష్యా డీజిల్ అమ్మకం, సరఫరా, అన్‌లోడింగ్, దిగుమతులకు సంబంధించిన లావాదేవీలకు అనుమతినిస్తూ అమెరికా ట్రెజరీ శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సడలింపులు 2027 ఏప్రిల్ 7వ తేదీ వరకు అమలులో ఉంటాయని అమెరికా స్పష్టం చేసింది.

**NSD**

---------------------------

**JAISHANKAR- ETHIOPIAN PM**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అడిస్ అబాబాలో ఇథియోపియా ప్రధానమంత్రి అబియ్ అహ్మద్ అలీతో సమావేశమయ్యారు. ఇటీవలి సంవత్సరాలలో భారత్ ఇథియోపియా దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారం గణనీయమైన వృద్ధి సాధించిందని జయశంకర్ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. అనంతరం ఒక సభలో ప్రసంగిస్తూ... డాక్టర్ జైశంకర్ 'గ్లోబల్ సౌత్' ఆందోళనలను విస్తృతంగా ప్రచారం చేయడానికి భారత్, ఆఫ్రికా దేశాలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందుతున్న దేశాలపై ప్రపంచ సంక్షోభాల ప్రభావాన్ని బలంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని, దానిని అంతర్జాతీయ సమాజం విస్మరించకూడదని జయశంకర్ అన్నారు.

**NSD**

---------------------------

**NOIDA AIRPORT RENAME**

జేవార్‌లోని నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం పేరును నరేంద్ర మోదీ అంతర్జాతీయ విమానాశ్రయం, నోయిడా-జేవార్‌గా మార్చాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు ప్రతిపాదనను ఆమోదించింది.

సమావేశానంతరం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ... తన మంత్రివర్గం తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విమానాశ్రయం ఉత్తరప్రదేశ్‌కు ఒక గొప్ప బహుమతి అని అభివర్ణిస్తూ, ఈ విమానాశ్రయం ఉత్తరప్రదేశ్‌లోనే అతిపెద్దదిగా అవతరించి, దేశంలోనే ఒక ప్రధాన విమానయాన కేంద్రంగా ఎదుగుతుందని ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కాగా, ఈ ఏడాది మార్చి 28న ప్రధానమంత్రి మోదీ ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించారు.

**NSD**

---------------------------

**CJP PROTEST**

గతంలో మార్గదర్శకాలను ఉల్లంఘించడం, ప్రజా భద్రతాపరమైన ఆందోళనలను కారణంగా చూపుతూ, జాతీయ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద ఈరోజు సీజేపీ తలపెట్టిన నిరసన ప్రదర్శనకు ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. నిన్న న్యూఢిల్లీలో ఢిల్లీ పోలీస్ జాయింట్ కమిషనర్ నూపుర్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ... జంతర్ మంతర్ వద్ద నిరసనలు లేదా ఇతర కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతి కోరుతూ దరఖాస్తులను కనీసం 10 రోజుల ముందుగానే సమర్పించాలని తెలిపారు. ప్రజా భద్రత, శాంతిభద్రతలను కాపాడేందుకు అవసరమైన ఆంక్షలు విధిస్తూ, భారతీయ నాగరిక్ సురక్షా సంహితలోని సెక్షన్ 163 కింద ఆ ప్రాంతంలో ప్రస్తుతం నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నాయని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించినట్లు తేలిన వారిపై ఢిల్లీ పోలీసులు తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటారని జాయింట్ కమిషనర్ హెచ్చరించారు.

**NSD**

---------------------------

**SONOWAL VESSEL ATTACK**

UAE లోని షార్జా యాంకరేజ్‌లో పనామా జెండాతో ప్రయాణిస్తున్న ముడి చమురు ట్యాంకర్‌పై నిన్న జరిగిన డ్రోన్ దాడి ఘటనలో, నౌకలో ఉన్న 22 మంది భారతీయ నావికులు సురక్షితంగా ఉన్నారని కేంద్ర ఓడరేవుల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ తెలిపారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని, భారతీయ సిబ్బంది భద్రత, క్షేమాన్ని

నిర్ధారించేందుకు అధికారులు షిప్ మేనేజ్‌మెంట్ కంపెనీతో సంప్రదింపులు జరుపుతున్నారని సోనోవాల్ సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు. గల్ఫ్ ప్రాంతం, నల్ల సముద్రంలో వాణిజ్య నౌకలు, నావికులపై జరుగుతున్న దాడులపై ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

**NSD**

---------------------------

**INDIA WORLD BOWL CHAMPION**

ఆస్ట్రేలియాలోని బర్వామ్‌లో జరుగుతున్న వరల్డ్ బౌల్స్ ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్ టోర్నమెంట్ లో భారత్ కు మొట్టమొదటి పతకాన్ని ఖాయం చేసి, అస్సాంకు చెందిన పుతుల్ సోనోవాల్ చరిత్ర సృష్టించారు. క్వార్టర్-ఫైనల్స్‌లో సింగపూర్‌కు చెందిన హ్యారిమన్ యుయెన్‌ను ఓడించి, సోనోవాల్ సెమీ-ఫైనల్స్‌కు చేరుకున్నారు. అస్సాం పోలీస్ విభాగంలో పనిచేస్తున్న 43 ఏళ్ల పుతుల్ సోనోవాల్, ప్రముఖ లాన్ బౌల్స్ క్రీడాకారులలో ఒకరిగా ఎదిగారు. ఇటీవల జరిగిన 2026 ఆసియా లాన్ బౌల్స్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్‌లో స్వర్ణ పతకం కైవసం చేసుకున్న సోనోవాల్, అంతర్జాతీయ వేదికపై తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకున్నారు.

**NSD**

---------------------------

**UP - RAJYASABHA ELECTIONS**

ఉత్తర ప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో 10 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి చెందిన 8 మంది, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ)కి చెందిన ఇద్దరు అభ్యర్థులు ఉన్నారు. ఈ మేరకు అభ్యర్థులందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఉత్తర ప్రదేశ్ శాసనసభ ప్రత్యేక కార్యదర్శి, రిటర్నింగ్ అధికారి అజిత్ వర్మ అధికారికంగా ధృవీకరించారు.

**NSD**

---------------------------

**ECI-FORM** 7

వ్యక్తిగత ఓటర్లు దాఖలు చేసే ఫారం-7 దరఖాస్తులపై ఎన్నికల సంఘం పరిమితులు విధించింది. అభ్యంతరాలు, దావాల స్వీకరణ కాలంలో గరిష్టంగా 10 దరఖాస్తులను, ఓటర్ల జాబితా నిరంతర నవీకరణ సమయంలో నెలకు ఐదు దరఖాస్తులను మాత్రమే అనుమతించింది. ఒక వ్యక్తిగత ఓటరు ఫారం-7 దరఖాస్తులను దాఖలు చేయడంపై సహేతుకమైన పరిమితులను నిర్దేశించాలని కోరుతూ, ఎన్నికల సంఘం రాష్ట్రాలు, పట్టణ కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్య ఎన్నికల అధికారులకు లేఖ రాసింది.

**NSD**

----------------------------

**NABIN OPPOSITION**

ప్రతిపక్షాలు దేశంలో అస్థిరతను సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని, విదేశీ శక్తుల ఆదేశాల మేరకు పనిచేస్తున్నాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆరోపించారు. న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ... ప్రతిపక్ష పార్టీలు దేశంలో అత్యంత ప్రమాదకర పరిస్థితిని సృష్టించేందుకు యత్నిస్తున్నాయని ఆరోపణలు చేశారు. భారత ప్రజాస్వామ్యానికి అపారమైన శక్తి ఉందని, అలాంటి ప్రయత్నాలను తిప్పి కొట్టేందుకు దేశ ప్రజలంతా ఏకమవుతారని అన్నారు. ప్రపంచ సంక్షోభాల నేపథ్యంలోనూ, భారత్ నిరంతర ప్రగతి పథంలో ముందుకు సాగుతోందని బీజేపీ అధ్యక్షుడు తెలిపారు.

**NSD**

----------------------------

**SWATI::DIVYA MP-I 10.10.2026**

**RAJASTHAN-TARANG SHAKTI**

Defence Minister Rajnath Singh will attend key events of the multinational air exercise Tarang Shakti 2026 at Air Force Station Jodhpur in Rajasthan today. The exercise, being conducted from September 26 to October 12, aims to strengthen operational cooperation, interoperability and mutual understanding among participating air forces.

Seven friendly foreign countries — Australia, the United States, the United Arab Emirates, France, Germany, Sri Lanka and Bangladesh — are participating alongside the Indian Air Force. Several other countries are taking part as observers. The exercise features a diverse range of advanced aircraft, including the F-35 Lightning II, Rafale, F-16, A400M and KC-30A.

Tarang Shakti provides participating air forces with opportunities for advanced joint training, coordinated mission planning and the exchange of operational expertise. It also promotes professional interaction among aircrew, mission planners and operational support personnel, with a focus on aerospace safety, mutual learning and a better understanding of each other's operational procedures.

Beyond flying operations, the exercise also includes professional, cultural and outreach activities to strengthen ties and promote cooperation among participating nations. <><><>

**JITENDRA DWIVEDI/JAIPUR/MAIL/0701 HRS.**

**SWATI::DIVYA MP-I 10.10.2026**

**NOIDA AIRPORT-RENAME**

The Uttar Pradesh government has decided to rename the Noida International Airport in Jewar as Narendra Modi International Airport, Noida-Jewar. The State Cabinet yesterday approved a proposal in this regard at a meeting chaired by Chief Minister Yogi Adityanath.

Addressing the media after the Cabinet meeting, Chief Minister Yogi Adityanath expressed gratitude to Prime Minister Narendra Modi on behalf of his Cabinet for the international airport, which he described as a major gift to Uttar Pradesh. The Chief Minister said, the airport is expected to become the largest in Uttar Pradesh and emerge as a major aviation hub in the country. Prime Minister Modi inaugurated the airport on 28th of March this year. <><><>

**SUSHIL CHANDRA TIWARI/ LUCKNOW/MAIL/0749 HRS**

**SWATI MP-I 10.10.2026**

**SONOWAL-VESSEL ATTACK**

Union Minister Sarbananda Sonowal has confirmed that all 22 Indian seafarers aboard a Panama-flagged crude oil tanker are safe following a drone attack at Sharjah Anchorage in the United Arab Emirates yesterday. In a social media post, Mr Sonowal said, the situation was being closely monitored and that authorities were in contact with the ship management company to ensure the safety and well-being of the Indian crew.

The incident comes amid growing concerns over attacks on commercial vessels and seafarers in the Gulf region and the Black Sea.

India and Liberia have jointly called for an immediate end to such attacks. The two countries recently launched the Group of Friends on Safety and Security of Shipping and Seafarers to strengthen international cooperation and safeguard maritime trade and seafarers. <><><>

**ANI/0805**

**SWATI MP-II 10.10.2026**

**SITHARAMAN-SINGAPORE PREZ-PM**

Union Finance Minister Nirmala Sitharaman held meetings with Singapore President Tharman Shanmugaratnam and Prime Minister Lawrence Wong to discuss strengthening bilateral cooperation, global economic developments and investment opportunities. According to the Ministry of Finance, Ms Sitharaman called on President Tharman at The Istana in Singapore yesterday. The meeting focused on advancing the Comprehensive Strategic Partnership between India and Singapore and further strengthening bilateral ties.

Singapore Prime Minister also welcomed the Finance Minister Sitharaman and said the discussions covered global economic developments and ways to navigate the ongoing energy crisis. He added that Ms Sitharaman had shared updates on India's development and emerging opportunities for investment and cooperation.

Singapore Foreign Minister Vivian Balakrishnan also welcomed Ms Sitharaman, highlighting opportunities for Singaporean companies to participate in India's long-term growth.

The meetings underline the commitment of both countries to deepen economic engagement, expand investment opportunities and strengthen cooperation amid evolving global economic conditions. <><><>

**ANI/0832**

**SWATI MP-I 10.10.2026**

**INDIA-WORLD BOWL CHAMPION**

India’s Putul Sonowal has created history by assuring the country of its first-ever medal at the World Bowls Champion of Champions in Barham, Australia. The 43-year-old from Assam achieved the milestone by reaching the semi-finals of the men’s singles event. Sonowal defeated Singapore’s Harriman Yuen in the quarter-finals to secure his place in the last four.

A member of the Assam Police, Sonowal has emerged as one of India’s leading lawn bowls players. He won the Men’s Singles gold medal at the 2026 Asian Lawn Bowls Championship, further strengthening his standing on the international stage. Earlier, at the 2026 Commonwealth Games in Glasgow, Sonowal defeated Canada’s Ryan Bester, a three-time Commonwealth Games medallist and former world outdoor champion, in the Men’s Singles event. The match went to a tie-break after both players won one set each, with Sonowal emerging victorious. <><><>

**ISHANI/NET/0604**

**SANJIO DP-I 10.10.2026**

**REV PM- MAHALAYA**

Prime Minister Narendra Modi has extended greetings to the people on the occasion of Mahalaya. In a social media post, Mr Modi wished that the blessings of Maa Durga bring happiness, compassion and hope to society. He wished that peace and prosperity prevail all around.

**Union Home Minister Amit Shah also extended his greetings to the people on the occasion. He said that Mahalaya marks the end of Pitri Paksha and the beginning of Devi Paksha, heralding the arrival of Maa Durga. He wished that the blessings of the**

**Goddess bring immense joy, happiness and prosperity into everyone's life.**

**<<<>>> SHIVANG/ 1151**

**SANJIO DP-I 10.10.2026**

**NABIN- OPPOSITION**

BJP National President Nitin Nabin today alleged that opposition parties are making efforts to create instability in the country and acting at the behest of foreign forces. Talking to reporters in New Delhi, Mr Nabin accused opposition parties of attempting to create a highly dangerous and serious situation in the country. He added that Indian democracy possesses immense strength and the people of the country would unite to thwart any such attempts. The BJP President said that despite persistent global crises, the country is forging ahead on a path of continuous progress.

**BYTE- NITIN NABIN**

Mr Nabin also accused the opposition of insulting the public mandate by spreading falsehoods in the name of the Constitution. He said repeated electoral defeats had led to desperation among opposition parties. The BJP President said that the government will deal firmly with attempts to create tension in the country.

**BYTE- NITIN NABIN**

**SHIVANG/SAMARTH/1141**

The Delhi Police has denied permission for the proposed protest by the CJP at Jantar Mantar in the national capital today, citing previous violations of guidelines and public safety concerns. Addressing the media in New Delhi yesterday, Delhi Police Joint Commissioner Nupur Prasad said, applications seeking permission to hold protests or other programmes at Jantar Mantar must be submitted at least 10 days in advance.

Ms Prasad further stated that prohibitory orders under Section 163 of the Bharatiya Nagarik Suraksha Sanhita are currently in force in the area, imposing necessary restrictions to maintain public safety and law and order. The Joint Commissioner warned that Delhi Police will take appropriate legal action against anyone found violating the law. Meanwhile, due to security reasons, the entry and exit at 45 metro stations will remain closed today till 06:00 PM. These include Janpath, Patel Chowk, Central

Secretariat, Lok Kalyan Marg, Rajiv Chowk, New Delhi, Seva Teerth and Mandi House. Delhi Traffic Police has also issued an advisory for traffic diversion in various parts of the National Capital.

**<><><>**

Prime Minister Narendra Modi has called for greater focus on the health, nutrition and overall development of adolescent girls. The Prime Minister made the remarks while chairing the valedictory session of the two-day National Departmental Summit on Women and Child Development in New Delhi yesterday. Mr Modi emphasized the importance of Jan Bhagidari (people's participation) and called for Anganwadi Centres to be developed as centres of community participation. He said families living near Anganwadi Centres should be encouraged to contribute on special occasions by sharing nutritious food, toys and other locally relevant items for children.

**<><><>**

All 10 candidates for the Rajya Sabha from Uttar Pradesh, including eight from the Bharatiya Janata Party (BJP) and two from the Samajwadi Party (SP), were declared elected unopposed yesterday. Returning Officer Ajit Verma, Special Secretary of the Uttar Pradesh Legislative Assembly, confirmed the unopposed election of all 10 candidates. The BJP candidates are Dharampal Singh, Prakash Pal, Shruti Gangwar, Vidya Sagar Sonkar, Priyanka Rawat, Radhakant Ojha, Gopi Krishna Pandey and Ram Pratap Singh Chauhan. The SP candidates are Ram Gopal Yadav and Dhanraj Parimal Nathwani.

**<><><>**

The United States has temporarily lifted sanctions on the sale and import of Russian-origin diesel fuel until 7th of April, 2027, following a conversation between US President Donald Trump and Russian President Vladimir Putin. The US Treasury Department announced the decision last night, authorizing transactions related to the sale, delivery, unloading and import of Russian diesel fuel, including imports into the United States. Diesel prices have surged globally amid disruptions to fuel supplies.

**<><><>**